క్లుప్తంగా

టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

అశ్వారావుపేట: అశ్వారావుపేటలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో పీజీటీ ఇంగ్లిష్ టీచర్ పోస్టుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తూము సంగీత గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20 నుంచి 25 వరకు పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపాల్ సూచించారు. పీజీలో ఇంగ్లిష్, బీఎడ్‌లో ఇంగ్లిష్ మెథడాలజీ చదివి, మూడేళ్ల అనుభవం ఉన్న మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిత్యావసరాల వితరణ

మణుగూరుటౌన్: ఇటీవల వరద ముంపునకు గురైన ఆదర్శ్‌నగర్, సుందరయ్యనగర్ తదితర గ్రామాలకు చెందిన 120 మందికి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో గురువారం రూ.1.20లక్షల విలువైన నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీలోని కిరాణా మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దాతలు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌కేటీ గ్రూప్స్ దోసపాటి నాగేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దండా రాధాకృష్ణ, వెచ్చా చంద్రశేఖర్, క్లాత్ అసోసియేషన్ సతీష్, ఫ్యాన్సీ అసోసియేషన్ బేతంచర్ల వెంకటేశ్వర్లు, వలసాల వెంకటరామారావు, కిరాణా అసోసియేషన్ బాలు, కంచర్ల మురళీ, మెడికల్ అసోసియేషన్ నాగేశ్వరరావు, రాధాశ్యామ్, సత్యనారాయణ, కూరగాయల అసోసియేషన్ సాగర్ తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కళాశాలలో తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

దుమ్ముగూడెం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కళాశాల అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. కళాశాల సిబ్బంది, విద్యార్థుల హాజరు శాతం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల పీఆర్‌టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం సంఘం ప్రాంతీయ కార్యాలయంలో దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారంపూడి దశమ్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల శాఖ అధ్యక్షునిగా తాళ్లూరి వంశీ మోహన్, ప్రధాన కార్యదర్శిగా డి.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.మల్లికార్జునరావు, మహిళా ఉపాధ్యక్షుడిగా ఆర్.కెజియ, కార్యదర్శిగా ఆర్.నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి,ఉపాధ్యాయులు జ్యోతి కుమార్, బి.శ్రీనివాస్, ఎల్.శివ, బి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో సామూహిక సీమంతాలు

దుమ్ముగూడెం: పోషణాభియాన్ కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు మారాయిగూడెం పరిధిలోని నిమ్మలగూడెం లక్ష్మీపురంలో గర్భిణులకు సామూహిక సీమంతాల వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామాల్లో సహజంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోధ్యాయులు బి.రవి మాట్లాడారు. కార్యక్రమంలో సింగవరం పంచాయతీ టీచర్లు రమణకుమారి, సుశీల, నిర్మల, అచ్చమ్మ తల్లులు గ్రామస్తులు శేకర్, హరి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా సురేష్

మణుగూరురూరల్: సంత్ సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా తేజావత్ సురేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ సేన సమావేశం గురువారం జరిగింది. జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంత్ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు, టీఎస్‌టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల నూతన కమిటీని ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా టి.సురేష్‌నాయక్‌ను నియమించారు. నియామకపత్రాన్ని జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంత్ సేవాలాల్ సేన మండల నాయకులు పాల్గొన్నారు.

అభ్యంతరాలకు రేపే చివరి గడువు

- పంచాయతీల ఓటరు జాబితా రెడీ..
- ఇప్పటికే నోటీస్ బోర్డులో ఉంచిన ఎంపీడీఓలు
- అభ్యంతరాల వెల్లడికి అవకాశం
- అవగాహన కోసం నాయకులతో అధికారుల సమావేశం



అన్నపురెడ్డిపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ మహాలక్ష్మి



బూర్గంపాడు: రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన ఎంపీడీఓ జమలారెడ్డి

ములకలపల్లి: నూతనంగా ప్రకటించిన ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే రేపటిలోగా తెలపాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మహాలక్ష్మి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలకు గురువారం సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు ఆయన సూచించారు.

బూర్గంపాడు: గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా డ్రాఫ్ట్ ఫోటో ఎన్నికల జాబితాలపై అభ్యంతరాలను తెలియజేసేందుకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయపార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జమలారెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ లిస్ట్‌లో అభ్యంతరాలుంటే ఈ నెల 21వ తేదీలోపు రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి సునీల్‌కుమార్, సూపరింటెండెంట్ రవీంద్రబాబు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

కాగా, సారపాక మేజర్ గ్రామపంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలని అఖిలపక్ష నాయకులు ఎంపీడీఓను కోరారు. ఈ మేరకు నాయకులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి, తాళ్లూరి జగదీశ్వరరావు, పేరాల శ్రీనివాస్, బత్తుల వెంకటేశ్వర్లు, చుక్కపల్లి బాలాజీ, భజన సతీష్ తదితరులు వినతిపత్రం అందించారు.

అన్నపురెడ్డిపల్లి: ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఎంపీడీఓ మహాలక్ష్మి తెలిపారు. స్థానిక కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తహసీల్దార్ ఈశ్వర్‌ప్రసాద్, ఎంపీఓ షబ్నా, పలుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: పంచాయతీ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే ఈ నెల 21వ తేదీలోపు తెలియజేయాలని ఎంపీడీఓ బయ్యారపు అశోక్ రాజకీయ పక్షాలను కోరారు. కార్యాలయంలో గురువారం అఖిలపక్షపార్టీల నాయకులతో ఆయన సమావేశమై మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, బీజేపీ, నాయకులు గోవిందరెడ్డి, భోజ్యానాయక్, దార వెంకటేశ్వరరావు, ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, ఎస్‌కె.ఉమర్, భోగి కృష్ణ, గుగులోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మణుగూరురూరల్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ జాబితాపై ఎంపీడీఓ సూచన మేరకు మణుగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలని సూచించారు.

కరకగూడెం: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 13వ తారీకున ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితాపై ఏమైనా సందేహాలుంటే తమకు తెలియజేయాలని కరకగూడెం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కుమార్ సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల బాధ్యులతో సమావేశం నిర్వహించారు.

మరమ్మతులకు నిధులు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేటరూరల్: గత జూలై, ఆగస్టు మాసాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రహదారులను తాత్కాలికంగా మరమ్మతులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.27లక్షల62వేల రూపాయాలు మంజూరు చేసినట్లు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. గురువారం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోగల చెన్నాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎఫ్‌డీఆర్ (ఫ్లడ్ డ్యామేజ్ రిపోర్టు) ప్రకారం అశ్వారావుపేట మండలంలో 9 పనులు, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఒకొక్కటి చొప్పున మొత్తం 11 పనులకు నిధులు వచ్చినట్లు చెప్పారు. భారీ వర్షాలు, వరద కారణంగా దెబ్బతిన్న అశ్వారావుపేట మండలంలోని నారంవారిగూడెం నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు రూ.1.92 లక్షలు, నారంవారిగూడెం నుంచి గుర్రాల చెరువు రోడ్డుకు రూ.2.10 లక్షలు, కేశప్పగూడెం నుంచి గుర్రాల చెరువు రోడ్డుకు రూ.1.50 లక్షలు, కన్నాయిగూడెం నుంచి గుబ్బల మంగమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డుకు రూ.4.50 లక్షలు, గోపన్నగూడెం నుంచి కంట్లం రోడ్డుకు రూ.1.80 లక్షలు, అశ్వారావుపేట నుంచి వాగొడ్డగూడెం రోడ్డుకు రూ.5 లక్షలు, అశ్వారావుపేట నుంచి పాపిడిగూడెం వరకు రూ.4.80 లక్షలు, గుమ్మడవల్లి నుంచి రామాలయం వరకు రూ.1.20 లక్షలు, రామచంద్రాపురం నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు రూ.1.80 లక్షలు, దమ్మపేట మండలం అల్లిపల్లిలోగల ఆలపాటి ప్రసాద్ ఇంటి వద్ద నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు రూ.1.20 లక్షలు, అన్నపురెడ్డిపల్లి మండలం కంపగూడెం నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు రూ.1.80 లక్షలు చొప్పున మొత్తం రూ.27లక్షల62వేల రూపాయాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వివరించారు. ఆయా పనులను త్వరలోనే ప్రారంభించి, సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, పీఆర్ డీఈ శ్రీధర్, పీఆర్ ఏఈ అక్షిత, కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, మొగళ్లపు చెన్నకేశవరావు, సత్యనారాయణ చౌదరి, మిండా హరి, ఆకుల శ్రీను, బండి చెన్నారెడ్డి, కోలా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే తాటి పర్యటన

అశ్వారావుపేటరూరల్: మండలంలోని తిరుమలకుంట, నందిపాడుతోపాటు పలు గ్రామాల్లో గురువారం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పర్యటించారు. ముందుగా నందిపాడు గ్రామంలో ఇటీవలె మృతి చెందిన పద్దం గంగరాజు కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తిరుమలకుంట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జుజ్జూరు దుర్గారావు గౌడ్‌ను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ అంకత మల్లికార్జున్ రావు, మాజీ సర్పంచ్ పొట్టా రాజులు, పద్దం జోగారావు, కృష్ణ, బైటి రాజేష్, వాడే నాగరాజు, కొనకళ్ల శ్రీనివాసరావు, జుజ్జూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్యావిధానానికి ఉద్యమించాలి

గుండాల: పీడీఎస్‌యూ 50 ఏళ్ల ఉద్య పోరాట స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం సాధనకోసం, నవ సమాజ నిర్మాణం కోసం విద్యార్థి లోకం పోరాడాలని ఆ సంఘం మాజీ రాష్ట్ర కోశాధికారి మందా సురేష్, మాజీ సర్పంచ్ కొమరం శాంతయ్యలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన పీడీఎస్‌యూ 50 వసంతాల సభలో వారు ప్రసంగించారు. ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే 50 వసంతాల బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఇల్లెందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్, సఫియా, అఖిల, ఆర్యశ్రీ, రామకృష్ణ, రాజేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వా నాయకులు

భద్రాచలంటౌన్: మహిళల కోసం ఏర్పాటు చేసిన చట్టాలను అధ్యయనం చేసి సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు. ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహిళా ప్రదర్శన ర్యాలీని పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. మహిళలందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం నినదించడం అభినందనీయమన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్‌లతో పాటు సఖి సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీలో ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రేలా నృత్యాలు చేశఋరు. కోలాటాలు నిర్వహిస్తూ పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.

చెక్కులు పంపిణీ

అశ్వాపురం: మణుగూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వాపురం, బూర్గంపాడు మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, ఓరుగంటి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్ర బృందం పూజలు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో పాదయాత్ర బృందం గురువారం పూజలు నిర్వహించారు. జిల్లాలోని త్రివేణి, కృష్ణవేణి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఓ బృందం తిరుమల తిరుపతికి పాదయాత్రకు బయలుదేరే ముందు రామాలయం చేరుకున్నారు. ఆలయ ప్రదక్షిణ చేసి మూల మూర్తులను దర్శించుకున్నారు. భద్రాచలం నుంచి సుమారు 615 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తామని పేర్కొన్నారు.

వైద్యశిబిరం..

అన్నపురెడ్డిపల్లి: మండలపరిధిలోని భీమునిగూడెం గ్రామంలో వైద్యాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. రోగులను పరీక్షించి, మందులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

35 శాతం లాభాల వాటా చెల్లించాలి

మణుగూరుటౌన్: 2023–24 వార్షిక సంవత్సరంలో సాధించిన లాభాలను వెల్లడించి, కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, జీఎంకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి, రామాచారి, బంగారి పవన్‌కుమార్, పవన్‌రాజ్‌కుమార్, ముకేశ్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, మురళీ కృష్ణ, రంపే శ్రీకాంత్, ఝొర్రపు వినయ్‌కుమార్, సత్యపాల్, సత్యనారాయణ, కనకయ్య, రేవన్, కుమారస్వామి, ప్రవీణ్, తిరుపతి, రాజేందర్, వేణు ఉన్నారు.

టీజేఎస్ నాయకుడి మృతి

అశ్వాపురం: తెలంగాణ జన సమితి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన పిప్పళ్ల శ్రీనివాస్ జ్వరం, అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బరగడ దేవదానం, జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, కాంగ్రెస్, సీపీఐ, పలు పార్టీల నాయకులు నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

రైతుకు న్యాయం చేయాలి

అశ్వారావుపేట: ఫలం రాని ఆయిల్‌పాం మొక్కలతో నష్టపోయిన రైతులకు ఆయిల్‌ఫెడ్ న్యాయం చేయాలని ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డికి అశ్వారావుపేట జోన్ ఆయిల్ ఫాం గ్రోయర్స్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యలు వినతిపత్రం అందజేశారు. గురువారం హైదరాబాద్‌లో చైర్మన్ కలిసిన వారు.. సమస్యను వివరించారు. ఇదే వినతిని ఆయిల్ ఫెడ్ ఎండీ, ఉద్యాన శాఖ కమిషనర్ యాశ్మిన్‌కు అందజేసినట్లు తెలిపారు.

నిలిచిన సైడ్ డ్రెయిన్ పనులు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం
- పనులు చేయాలని ఓ వర్గం.. వద్దని మరోవర్గం పట్టు



ఇరువర్గాల మధ్య వాగ్వాదం కొనసాగుతున్న దృశ్యం

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుండి జూలూరుపాడు రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీల నిర్మాణం రోడ్లు భవనాల శాఖాధికారులకు తలనొప్పిగా మారింది. రెండు రోజులుగా జేసీబీలతో డ్రెయినేజీల నిర్మాణాల కోసం మట్టి తీసే పనులు చేపట్టారు. ఈ క్రమంలో ఓ వర్గం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు గురువారం పనులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన ద్వితియశ్రేణి నాయకులు, గిరిజన సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఆర్‌అండ్‌బీ అధికారులు పనులను నిలిపివేశారు. వాస్తవానికి రోడ్డుకు ఇరువైపులా ఒక్కోవైపు 50 అడుగులు వెడల్పు చేయాల్సి ఉంది. అయితే గృహాలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుండటంతో 28 అడుగులకు తగ్గిస్తూ తుది నిర్ణయం తీసుకున్నారు. పనులు ప్రారంభమైనప్పటికీ నష్టం జరుగుతున్న ఇళ్లకు పరిహారం చెల్లించిన తరువాతే నిర్మాణం చేయాలని ఓ వర్గం పట్టుబట్టింది.

హైకోర్టు స్టే ఇచ్చినట్లు ప్రచారం..

ఆస్తులకు నష్టం వాటిల్లుతున్న 13 మంది ఇళ్ల యజమానులు హైకోర్టు ధర్మాసనాన్ని ఆశ్రయించారు. తమకు పరిహారం చెల్లించకుండా, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా డ్రెయినేజీ పనులు చేపట్టారని బాధితులు హైకోర్టులో పిటిషన్ వేసినట్లు సమాచారం. ఈ క్రమంలో భూసేకరణ అనంతరమే డ్రెయిన్‌ల నిర్మాణాలు చేయాలని హైకోర్టు స్టే ఉత్తర్వుల జారీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ లక్ష్మానాయక్‌ను 'సాక్షి'వివరణ కోరగా.. కొంత మంది అడ్డుకోవడంతో పనుల ఆపేశామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు ప్రారంభిస్తామన్నారు. హైకోర్టు స్టేపై సమాచారం లేదన్నారు.

లోక్ అదాలత్‌కు సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

భద్రాచలంటౌన్: రోజుల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను నేషనల్ లోక్ అదాలత్‌లో పరిష్కారించే విధంగా కృషి చేయాలని భద్రాచలం ఫస్ట్ క్లాస్ జడ్జి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక కోర్టులో బార్ అసోసియేషన్, లాయర్స్‌తో గురువారం ఆయన కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 28న జరగబోయే నేషనల్ నేషనల్ లోక్ అదాలత్‌లో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న వాటిని స్వల్ప కాలంలో పరిష్కరించే విధంగా లాయర్లు పూర్తి సహకారాన్ని అందించాల్సిందిగా కోరారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్, చెక్కు, భార్యాభర్తల గొడవలు, బ్యాంకు, బీఎస్ఎన్ఎల్, పోస్ట్ ఆఫీస్, శ్రీరామ్ చిట్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

సాయి ఆలయంలో అన్నదానం

మణుగూరురూరల్: మండలంలోని సాయినగర్‌లో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. మణుగూరు ప్రాంతానికి చెందిన సాంతినేని నాగేశ్వరరావు–సామ్రాజ్యం దంపతులు, వారి కుమారుడు శశాంక్–లక్ష్మీ తనూష దంపతులు, మోహన శ్రీనిధి, సూర్యశ్రీలు ఆలయంలోని సాయినాథుడిని దర్శించుకుని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాత దంపతులను ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దోసపాటి నాగేశ్వరరావు, సీహెచ్ బాలకేశవరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న, సాయి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లోని సాయిబాబా వారి మందిరంలో ప్రతి గురువారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దివంగత నాదెళ్ల భాస్కర్ రావు జ్ఞాపకార్థం వారి సతీమణి సుభద్ర, కుమారుడు నవీన్ చౌదరి, కుమార్తె సాయి నికిత రూ.41,427 విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. కమిటీవారు స్వామివారి ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కోశాధికారి కుంచాల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మణుగూరురూరల్: ఈ నెల 22,23 తేదీల్లో కొత్తగూడెం జరిగే ఆటో, క్యాబ్ డ్రైవర్లు అండ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ముద్రించిన వాల్‌పోస్టర్లను గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ, ఏఐటీయూసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు డిమాండ్లపై జరిగే రాష్ట్ర మహాసభలకు ఆటో, క్యాబ్ డ్రైవర్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు తోట రమేష్, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, నాయకులు ఎస్‌కె.సర్వర్, కోడి వీరభద్రం, ఎండి.నజీర్, కొత్తకొండ మల్లేష్,బోలి శ్రావణి, చింటూ, నవీన్, నాగేశ్వరరావు, నేష్లాయిస్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మణుగూరుటౌన్: వాలీబాల్ ఆడుతూ క్రీడలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం



బూర్గంపాడు: ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మండల అధికారులు

మణుగూరుటౌన్: క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల స్థాయి క్రీడోత్సవాలు హెచ్‌ఎం.నాగశ్రీ అధ్యక్షతన స్థానిక జెడ్పీహై స్కూల్‌లో ప్రారంభం కాగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. గౌరవ వందనం స్వీకరించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. హైస్కూల్ గ్రౌండ్ లెవలింగ్‌కు వాకింగ్ ట్రాక్‌కు పనులు, డ్రింకింగ్ వాటర్‌కు రూ.20 లక్షలు నిధులు మంజూరు చేశామన్నారు. పాత మణుగూరులోని గర్ల్స్ హై స్కూల్‌లో తరగతి గదులు, వసతుల కల్పన కోసం రూ.25 లక్షలు మంజూరయ్యాయని, పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. 17 ప్రభుత్వ, 13 ప్రైవేట్ పాఠశాలలు క్రీడాపోటీలకు హాజరుకాగా.. ఎమ్మెల్యే క్రీడా జెండా ఆవిష్కరించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వాలీబాల్ ఆడి ఆటలు ప్రారంభించారు.

మరోవైపు, సమితిసింగారంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామస్తుల నుంచి తాగునీటి, విద్యుత్ ఇరిగేషన్‌కు సంబంధించిన ఫిర్యాదులు రాగా.. పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. క్రీడల ప్రారంభ కార్యక్రమంలో ఎంఈఓ వీరాస్వామి, ఎంఎస్ఓ స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, శివ, నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, పాతూరి వెంకన్న గాండ్ల సురేశ్, కూచిపూడిబాబు, కుర్రం రవి, రహీం, వరలక్ష్మి, మధు, మహబూబ్, అబ్దుల్లా, కూరపాటి సౌజన్య, మానస, ఆదిలక్ష్మి, కల్యాణ్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు శ్రీలత, యశోద, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదినారాయణ, ఉయ్యూరు కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

బూర్గంపాడు: 68వ మండల స్థాయి పాఠశాలల క్రీడాపోటీలు బూర్గంపాడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గురువారం ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖాధికారి సమ్మయ్య క్రీడా మాంత్రికుడుగా పేరొందిన మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్యా. జోనల్ గేమ్ కన్వీనర్ రవిలాదేవి, ఉపాధ్యాయులు, పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

'రాధిక' విద్యార్థుల ప్రతిభ..

పినపాక: మండలంలోని జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన మండల స్థాయి క్రీడల్లో రాధిక స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. మండల స్థాయి క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించారు. అంతేకాకుండా మండల స్థాయి నుండి జోనల్ స్థాయి క్రీడలకు సీనియర్ విభాగంలో ఏడుగురు క్రీడాకారులు, జూనియర్స్ విభాగంలో ఆరుగురు క్రీడాకారులు ఇంటి కావడంపై పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు జయసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నిరోషాలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.